WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

5-1-2025

## వామనవతారంలో వైకుంఠ రాముడు

- మూడో రోజుకు చేరిన ముక్కోటి అధ్యయనోత్సవాలు
- పెద్దఎత్తున పాల్గొన్న భక్తులు

భద్రాచలం, మహా : భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దివ్య క్షేత్రంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు శనివారం నాల్గవ రోజుకు చేరుకున్నాయి.



07



## పూసుకుంట గ్రామ అభివృద్ధికి తొలి అడుగు

### ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వారావుపేట/దమ్మపేట, మహా: దమ్మపేట మండలంలోని పూసుకుంట గిరిజన గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయి. వెనుకబడిన ప్రాంతాల్లో వ్యవసాయ రంగం ద్వారా ఆర్థిక బలోపేతం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్టీఎస్డీఎఫ్ పథకం కింద మంజూరైన బోరుబావులను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం ప్రారంభించారు.

07

## మోడీ చేసే మోసాలకు భారతరత్న ఇవ్వాలి

- లక్ష కోట్ల అప్పు చేస్తున్న రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి
- ఖమ్మం సొంత జిల్లాను అభివృద్ధి చేసుకోలేని ముగ్గురు మంత్రులు ఉన్నారు
- వరద బాధితులకు ప్రభుత్వం చేసింది శూన్యం
- సీతారామ ప్రాజెక్టు ఊసే లేదు
- దోచుకోవడం దాచుకోవడమే సర్కార్ పని
- విలేకరుల సమావేశంలో డాక్టర్ కే ఏ పాల్

06






# మాది రైతు ప్రభుత్వం

## రైతులకు మేలు చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

- సంక్రాంతికే ఇందిరమ్మ ఇండ్లు..
- ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి
- అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు
- కూసుమంచి మండలంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు
- సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి

02



మాది రైతు ప్రభుత్వం. రైతుల సంక్షేమమే మా అందరి లక్ష్యం.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే రైతులకు మేలు చేసే ప్రభుత్వం.. అందుకే రైతుల కోసం రుణమాఫీ చేసినం, దరణి పథకాన్ని తుంగలో తొక్కి, భూమాత పథకాన్ని అమలు చేసినం. ఇప్పుడు రైతుల కోసం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తానం.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు మేలు చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

FOLLOW: @ANNTELUGU
5-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# మాది రైతు ప్రభుత్వం

## రైతులకు మేలు చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

- సంక్రాంతికే ఇందిరమ్మ ఇండ్లు..
- ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు
- కూసుమంచి మండలంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం, జనవరి 4,మహా:** మాది రైతు ప్రభుత్వం. రైతుల సంక్షేమమే మా అందరి లక్ష్యం.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే రైతులకు మేలు చేసే ప్రభుత్వం.. అందుకే రైతుల కోసం రుణమాఫీ చేసినం, దరణి పథకాన్ని తుంగలో తొక్కి, భూమాత పథకాన్ని అమలు చేసినం. ఇప్పుడు రైతుల కోసం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తానం.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు మేలు చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి కూసుమంచి, నేలకొండపల్లి మండల లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు. ఎం.జి.ఎన్. ఆర్.ఈ.జి.ఎస్. నిధులు రూ.15 లక్షలతో కూసుమంచి మండలం లోక్యా తండా గ్రామంలో చేపట్టిన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, కోక్యతండా గ్రామంలో రూ.20 లక్షలతో, లింగారం తండాలో 19 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. అనంతరం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి మండలానికి చెందిన మొత్తం (42) మంది లబ్ధిదారులకు 16 లక్షల ఒక వేయి ఐదు వందలు, కూసుమంచి మండలానికి చెందిన మొత్తం (64) మంది లబ్ధిదారులకు 18 లక్షల 80 వేల 500 రూపాయలు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పేదలు కుటుంబంతో సంతోషంగా, ఆరోగ్యంగా ఉండే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మార్పు కావాలని పేదలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఇండ్లను పూర్తి చేసేందుకు నిధులు మం జూరు

రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది ఇండ్లు కావాలని దరఖాస్తు చేశారని, ఇప్పటి వరకు 64 లక్షల దరఖాస్తుల సర్వే ఈ యాప్ ద్వారా పూర్తి చేసామని, మిగిలిన దరఖాస్తుల సర్వే మరో నాలుగు రోజులలో పూర్తి చేస్తామని అన్నారు. గతంలో వివిధ దశలలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా సంక్రాంతి లోపు పంపిణీ చేస్తామని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మం జూరు చేస్తామని అన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సర ఫరాకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసు కోవాలని మంత్రి ఆదేశించారు. రైతులు, యువ కులు, మహిళల సంక్షేమం కోసం ఇందిరమ్మ రాజ్యం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. నేడు జరిగే క్యాబినెట్ సమావేశంలో రైతన్నలకు శుభవార్త ఉంటుందని మంత్రి తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్ గ్రంథాలయాల్లో పర్యటన

**ఖమ్మం సిటి, జనవరి 04, మహా:** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల గాంధీ పార్క్ , పాత మున్సిపల్ కార్యాలయంలోని గ్రంథాలయాలను మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య సందర్శించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో పరస్పర చర్చలు జరిపారు. గ్రంథాలయ వసతుల పట్ల పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పుస్తకాలు, న్యూస్ పేపర్లు, టేబుల్స్, కుర్చీలు, తాగునీరు, ఫ్యాన్లు, లైట్లు అందుబాటులో ఉన్నాయా అనే అంశాలను పరిశీలించారు.విద్యార్థుల అభ్యర్థన మేరకు గ్రంథాలయ తెరచిన సమయాన్ని పెంచాలని సూచించారు. లైటింగ్ సదుపాయాలను మెరుగుపరచాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మహిళల కోసం ప్రత్యేక టాయిలెట్లను అందుబాటులో ఉంచాలని, పురుషుల కోసం వేరే టాయిలెట్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పరీక్షల సమీపంలో ఉన్న దృష్ట్యా లైబ్రరీ పని వేళలను ఉదయం నుంచి రాత్రి వరకు విస్తరించాలని నిర్ణయం తీసుకున్నారు. న్యూస్ పేపర్ చదువుతున్న వారికి ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని, ఆ గది కారణంగా ఇతర విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. గ్రంథాలయాలకు అవసరమైన పుస్తకాలను సమకూర్చే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఉపకార వేతనాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**ఖమ్మం, జనవరి 4:మహా:** కార్మికుల పిల్లలు, కార్మికులు ఉపకార వేతనాలు కొరకు ఫిబ్రవరి 15 లోగా దరఖాస్తు చేయాలని కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ కె. విజయ భాస్కర్ రెడ్డి శనివారం తెలిపారు.దుకాణాలు, వాణిజ్య సంస్థలు, కర్మాగారాలు, మోటార్ రవాణా సంస్థలు, సహకార సంస్థలు, ఇతర ట్రస్ట్ లలో పనిచేయుచున్న కార్మికుల పిల్లలు, కార్మికులకు ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఐ.టి.ఐ. కోర్సు ఉత్తీర్ణులైన వారికి వెయ్యి రూపాయలు, పాలిటెక్నిక్ కోర్సుకు 1500 రూపాయలు, ఇంజినీరింగ్, మెడిసిన్, లా, బి.ఎస్.సి., బి.సి.ఏ., ఎం.సి. ఏ., బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, బి.బి.ఏ., యం.బి.ఏ., డిప్లొమా, పిజి డిప్లొమా ఇన్ మెడికల్ లేబొరేటరీ టెక్నీషియన్ కోర్సు ఉత్తీర్ణులైన వారికి రెండు వేల రూపాయలు ఉపకార వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు మేడే నాటికి లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారని కె. విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు.

## పొంగులేటిని కలిసిన మిట్టపల్లి నాయకులు

**తల్లాడ, జనవరి 4, మహా:** మిట్టపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర రెవెన్యూ సమాచారం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సమావేశంలో, గ్రామ అభివృద్ధి అంశాలు, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం , గ్రామ సమస్యలపై చర్చ జరిగింది. మంత్రి పొంగులేటి, సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మిట్టపల్లి గ్రామ నాయకులు పోట్రు శ్రీనివాసరావు, మాగంటి శ్రీనివాసరావు, ముదిగొండ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కూసుమంచిలో పీఎస్ఆర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్



**పాలేరు, జనవరి 4, మహా:** కూసుమంచి మండల కేంద్రంలో, స్థానిక ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 12 నుంచి పీఎస్ఆర్ లీగ్-2 క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో క్రికెట్ లీగ్ టోర్నమెంట్ పోస్టర్ ను రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామీణా స్థాయిలో క్రీడా పోటీలను ప్రోత్సహించడం సంతోషకరమన్నారు. టోర్నమెంట్ లో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబురి దయాకర్ రెడ్డి, బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కూసుమంచి మండల మాజీ ఎంపిపి బాణోత్ శ్రీనివాస్, కూసుమంచి మాజీ ఎంపిటిసి మాదాసు ఉపేందర్ రావు, కూసుమంచి మాజీ సర్పంచ్ చెన్న మోహన్ రావు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న జాన్ వెస్లీ



**పాలేరు, జనవరి 4, మహా:** పాలేరు నియోజకవర్గం,కూసుమంచి మండలం, లాల్ సింగ్ తండా గ్రామానికి చెందిన భూక్యా.జాన్ వెస్లీ ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం లో డాక్టరేట్ సాధించారు. అత్యంత మారుమూల తండా ప్రాంతానికి బస్సు సౌకర్యం లేని ప్రాంతం నుంచి చదువుకున్న సేవ,శాంకు కుమారుడు అయిన భూక్య జాన్ వెస్లీ డాక్టరేట్ అందుకున్నారు. ప్రొఫెసర్ జి. సురేష్ బాబు, ప్రొఫెసర్ పి. సతీష్ కుమార్ పర్యవేక్షణలో "ఎన్హాన్స్మెంట్ ఆఫ్ పవర్ క్వాలిటీ ఫర్ గ్రిడ్ కనెక్టెడ్ హైబ్రిడ్ రిన్యేబుల్ ఎనర్జీ సోర్సెస్ బై యూజింగ్ లాంగ్ షార్ట్ టర్మ్ మెమొరీ ఆర్టిఫీషియల్ న్యూరల్ నెట్వర్క్ కంట్రోలర్ " అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ వారు డాక్టరేట్ ప్రకటించారు. జాన్ వెస్లీ మీడియాతో మాట్లాడుతూ చాలా మారుమూల ప్రాంతాల్లో అత్యంత నిరుపేద కుటుంబంలో జన్మించిన నేను ఇంత కష్టపడి చదువుకున్నానని, నా తల్లిదండ్రులు, స్నేహితుల ప్రోత్సాహంతో డాక్టరేట్ సాధించానని, అందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. జాన్ వెస్లీ కి డాక్టరేట్ రావడం పట్ల గిరిజన నాయకులు భూక్యా సురేష్ నాయక్, బానోతు మోతిలాల్, మాజీ సర్పంచ్ బానోతు వెంకట్ నాయక్ అభినందనలు తెలిపారు.



# చెల్లెమ్మ.. టీ సూపర్

## మహిళలు ఆర్థికంగా బలపడాలి.. మహిళల కోసమే ఇందిరా మహిళా శక్తి అమలు

### ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం రూరల్/పాలేరు, జనవరి 4, మహా :** ఏరా చెల్లమ్మ...టీ చేశావా....ఇవ్వు ... చాయ్ బాగా పెట్టావురా.. వాహ్ భలే ఉంది రా చాయ్ అంటూ తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో టీ స్టాల్ ఏర్పాటు చేసిన మహిళను అభినందించారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన ఆ టీ స్టాల్ ను శనివారం మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం రఘు రాం రెడ్డి తో కలిసి ప్రారంభించారు. మహిళలు స్వశక్తి తో ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరుతో రుణాలు ఇప్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరుతో రుణాలు ఇప్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో వ్యాపారవేత్తలుగా ఎదిగి, ఆర్థికంగా బలపడాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వారితో పాటు రాష్ట్ర నాయకురాలు బేబీ స్వర్ణ కుమారి,మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భైరు.హరినాథ్ బాబు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్,ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**ఖమ్మం, జనవరి 4:మహా:** కార్మికుల పిల్లలు, కార్మికులు ఉపకార వేతనాలు కొరకు ఫిబ్రవరి 15 లోగా దరఖాస్తు చేయాలని కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ కె. విజయ భాస్కర్ రెడ్డి శనివారం తెలిపారు.దుకాణాలు, వాణిజ్య సంస్థలు, కర్మాగారాలు, మోటార్ రవాణా సంస్థలు, సహకార సంస్థలు, ఇతర ట్రస్ట్ లలో పనిచేయుచున్న కార్మికుల పిల్లలు, కార్మికులకు ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఐ.టి.ఐ. కోర్సు ఉత్తీర్ణులైన వారికి వెయ్యి రూపాయలు, పాలిటెక్నిక్ కోర్సుకు 1500 రూపాయలు, ఇంజినీరింగ్, మెడిసిన్, లా, బి.ఎస్.సి., బి.సి.ఏ., ఎం.సి. ఏ., బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, బి.బి.ఏ., యం.బి.ఏ., డిప్లొమా, పిజి డిప్లొమా ఇన్ మెడికల్ లేబొరేటరీ టెక్నీషియన్ కోర్సు ఉత్తీర్ణులైన వారికి రెండు వేల రూపాయలు ఉపకార వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు మేడే నాటికి లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారని కె. విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు.

## నాయి బ్రాహ్మణ సంఘం భారీ బైక్ ర్యాలీ

**ఖమ్మం సిటి, జనవరి 04 , మహా:** ఖమ్మం పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం ఎన్నికల శంఖారావం మోగింది.ఖమ్మం పట్టణ సంఘ ఎన్నికల్లో అధ్యక్ష కార్యదర్శులుగా యలమందల జగదీష్, గుండ్లపల్లి శ్రీనివాస్ పోటీచేసేందుకై నామినేషన్ ప్రక్రియలో భాగంగా ఖానాపురంలోని శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం నగర ప్రధాన కూడళ్ల మీదుగా 200 మోటార్ సైకిళ్ళతో ర్యాలీ నిర్వహించారు.అనంతరం సరిత క్లిని క్ సెంటర్ లోని నాయి బ్రాహ్మణ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ కు చేరుకున్నారు. అధ్యక్షులుగా పోటీ చేస్తున్న యలమందల జగదీష్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతానని,తమ హక్కుల సాధనలో పోరాడేందుకు ముందు వరుసలో ఉంటానని సంఘాన్ని బలోపేతం చేస్తూ,ప్రతి సమస్యను పరిష్కరించుకుందామని అన్నారు. నంద్యాల రాము, సురభి సైదులు, విజయ్, తుపాకుల కృష్ణ, రాసమల్ల నరసింహారావు, యలమందల కోటయ్య,గుళ్లపల్లి నరేష్,అద్దంకి పాపారావు యలమందల శ్రీనివాస్, శ్రీకాదా శ్రీనివాస్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్ర స్థాయికి భరత్



**మధిర, జనవరి 4, మహా:** రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ కి భరత్ విద్యార్థి ఎంపికయ్యారు పట్టణానికి చెందిన భరత్ టెక్నో స్కూల్ విద్యార్థి శీలం రాజశేఖర్ రెడ్డి శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో తెలంగాణ స్టేట్ సోషల్ ఫారం వారు నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా భరత్ విద్యా సంస్థల అధినేతలు శీలం విద్యాలత వెంకట రెడ్డి దంపతులు ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించి రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ చాటాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, ఉమా, డీన్ రవీందర్ రెడ్డి,స్రవంతి సోషల్ టీచర్ భవాని, నాగరాజు, అజీమ్, పాషా, ప్రసాద్, గోపాల కృష్ణ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ డప్పు కొనాలి ప్రతి ఇంటిలో డప్పు ఉండాలి

- ఫిబ్రవరి ఏడున వెయ్యి గొంతులు .. లక్ష డప్పులు ప్రపంచం చూడబోతుంది
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సునీల్ మాదిగ
- ఖమ్మం జిల్లా రథయాత్రను విజయవంతం చేయండి



**మధిర, జనవరి 4, మహా:** ఫిబ్రవరి ఏడున వెయ్యి గొంతులు లక్ష డప్పులను ప్రపంచం చూడబోతుంది అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ అన్నారు. శనివారంమధిర స్థానిక కార్యాలయం కేంద్రంగా జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మధిర మండలం అధ్యక్షులు మేకల రాజా మాదిగ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ.. ఫిబ్రవరి ఏడున వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన ప్రపంచం చూడబోతుందని సుప్రీంకోర్టు తీర్పును అనుసరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి ఏడున ప్రపంచ చరిత్రలో ఎక్కడా లేని విధంగా వెయ్యి గొంతులు లక్ష డబ్బులతో మాదిగ మాదిగ ఉపకులాల మహా ప్రదర్శన జరుగుతుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం న్యాయమైన ఉద్యమం అని మొదటి నుంచి అన్ని వర్గాల అన్ని సంఘాల అన్ని రాజకీయ పార్టీల మద్దతు కలిగిన ఏకైక ఉద్యమం ఎమ్మార్పీ ఉద్యమం అన్నారు ఈ మహా ప్రదర్శనకు అన్ని వర్గాల కవులు కళాకారులు మాదిగ కళాకారులు డప్పు కళాకారులు తరలివస్తున్నారని ప్రతి మాదిగ ప్రతి ఉద్యమ మద్దతుదారులందరూ ప్రతి ఒక్కరు డప్పు కొనాలి ప్రతి ఇంట్లో డప్పు ఉండాలి అని పిలుపునిచ్చారు. ఈ సభ విజయవంతముకై ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రారంభమయ్యే వెయ్యి గొంతులు లక్ష డప్పుల రథయాత్రను మరియు ఖమ్మం జిల్లా మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో యంఆర్పీఎస్ జిల్లా నాయకులు కొండూరు రాజేష్ మాదిగ యంఎస్పి నియోజకవర్గ నాయకులు తెల్లూరి రాజా రత్నం మాదిగ యంఎస్పి జిల్లా నాయకులు గట్టి గుండె కిషోర్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు కుక్కల బాబు మాదిగ చితిరాల జోసెఫ్ మాదిగ గట్టి గుండె వెంకట్ మాదిగ కోట జోసెఫ్ మాదిగ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

మహా పత్రిక
ANN తెలుగు

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

- భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి
- హెడ్ క్వార్టర్ లో రోడ్డు భద్రతా ప్రమాణాలపై భారీ ర్యాలీ
- ఆహార నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలి
- రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్



**ఖమ్మం, జనవరి 04: మహా:** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మంత్రి, హైదరాబాద్ నుంచి రోడ్లు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఎస్.ఈ. ఎం.బి. హేమలత, ఎన్.హెచ్. ఈఈ యుగంధర్, ఆర్డీఓ జి. నరసింహారావు, ఆర్ అండ్ బి ఈ.ఈ. తానేశ్వర్, నేషనల్ హై వే అధికారిణి కె. దివ్య, మధిర మునిసిపల్ కమిషనర్ ఏ. సంపత్ కుమార్, సత్తుపల్లి, మధిర టి.పి.ఎస్. శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అవగాహన చర్యలు చేపట్టాలి

రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలల్లో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే



**నేలకొండపల్లి, జనవరి 4 మహా :** మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని వైద్యాధికారి డాక్టర్ నిరోషా పేర్కొన్నారు. మండలం లోని చెరువుమాదారం గ్రామంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు శనివారం పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరం అన్నారు. ఆరోగ్యం ను కాపాడేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం వసతి గృహం సంక్షేమాధికారి ఓదెలు, ఏఎన్యం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా సింగారెడ్డిపాలెం లోని గురుకుల బాలికల పాఠశాలలో వైద్య పరీక్షలు -నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. శ్రావణ్కుమార్, గురుకుల ప్రిన్సిపాల్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా ఉమ్మినేని క్రిష్ణ



**బోనకల్, జనవరి 4, మహా:** ఖమ్మం పార్లమెంటరీ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడు మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఉమ్మినేని క్రిష్ణ నియమితులుయ్యారు. శనివారం ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి చేతుల మీదుగా ఉమ్మేనేని కృష్ణ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఉమ్మినేని కృష్ణ గత కొన్ని సంవత్సరాలుగా తన రాజకీయ ప్రస్థానాన్ని పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంట కొనసాగిస్తూ మండల కేంద్రంలో పొంగులేటి యొక్క ప్రధాన అనుచరుడిగా పేరు తెచ్చుకోని ఆయనకు నమ్మకస్తుడిగా ఉంటూ వస్తున్నారు.

## విద్యార్థులకు మెనూ చార్జీలు పెంచండి



**పాలేరు, జనవరి 4, మహా:** మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. శనివారం ఏఐటియుసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా కూసుమంచి ఎంపీడీవో కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మండల అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రెడ్డికి అందించారు. ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, ఏ ఐ టి యు సి ఖమ్మం జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్ మాట్లాడుతూ.. కార్మికులు పిల్లలకు అన్నం వండి వడ్డించడమే కాక వారు కిరాణా షాపుల వద్ద అప్పులు తీసుకువచ్చి వడ్డించడం జరుగుతుందని కానీ బిల్లులు మాత్రం అరకొరగా వస్తున్నాయని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన కోడిగుడ్ల బిల్లులను 9, 10తరగతుల బిల్లులను అల్పాహార బిల్లులను రాగి జావా తయారు చేసినందుకు గ్యాస్ బిల్లలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందన్నారు.

## ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఎంను ఆదరించండి

**వైరా, జనవరి 04, మహా:** నిరంతరం ప్రజల పక్షాన సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న సిపిఎం పార్టీని ఆదరించాలని భవిష్యత్ పోరాటాలు కలిసి రావాలని సిపిఎం బలపడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. శనివారం ఇంటింటికి సిపిఎం కార్యక్రమం వైరా మున్సిపాలిటీ పరిధిలో పదో వార్డు గండగలపాడులో ఆయన ప్రారంభించారు. ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం భవిష్యత్తులో అనేక పోరాటాలు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని అన్నారు. ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని ప్రజలు ఆదరించి ఉద్యమాలను బలపరిచి భాగస్వాములు కావాలని కోరారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ సిపిఎం కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, డివిజన్ కమిటీ సభ్యురాలు మచ్చా మణీ, శాఖ కార్యదర్శి గుమ్మ నరసింహారావు, పార్టీ పట్టణ నాయకులు కామినేని రవి మల్లెంపాటి రామారావు, పల్లెబోయిన వెంకటేశ్వర్లు, పల్లెబోయిన కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## డయల్ 100 సేవలపై పోలీసుల స్పష్టమైన సూచనలు

**ఖమ్మం, జనవరి 4:మహా:** డిసెంబర్ 2024లో డయల్ 100కు మొత్తం 4134 కాల్స్ అందాయని, వీటిలో 107 కేసులు నమోదు చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఐపీఎస్ తెలిపారు. మహిళలపై వేధింపులు, దొంగతనాలు, సాధారణ ఘాతులు, యాక్సిడెంట్లు, అనుమానాస్పద మరణాలు, ఇతర కేసులతో సంబంధించి ఈ కేసులు నమోదు చేసినట్లు వివరించారు. పోలీసు శాఖకు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే డయల్ 100ను వినియోగించాలని కమిషనర్ సూచించారు. కొంతమంది ప్రజలు పేక్ కాల్స్ చేస్తుండటం వల్ల అసలు బాధితులు సేవలు పొందలేకపోతున్నారని తెలిపారు. డయల్ 100 సేవలు 24 గంటలూ అందుబాటులో ఉండటంతో ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా తక్షణ సహాయం పొందవచ్చని తెలిపారు.ప్రజలు బాధ్యతగా వ్యవహరించి డయల్ 100ను సరైన విధంగా ఉపయోగించాల్సిన అవసరం ఉన్నట్లు పోలీసు శాఖ వెల్లడించింది.

మహా పత్రిక
ANN తెలుగు

# ఖమ్మంలో వరుస దొంగతనాలకు తెర



## 18 లక్షల ఆభరణాలతో నిందితుడు అరెస్ట్
## వివరాలను వెల్లడించిన ఏసిపి రమణమూర్తి

**ఖమ్మం క్రైమ్, జనవరి 4, మహా:** ఖమ్మంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితున్ని అరెస్టు చేసినట్టు ఖమ్మం ఎస్పిపి రమణమూర్తి తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా నాలుగు జిల్లాలలో పలు దొంగతనాలకు పాల్పడుతున్న రెండింటిని అరెస్ట్ చేసిన సందర్భంగా శనివారం ఖమ్మం టూ టౌన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ రమణమూర్తి ఇందుకు సంబంధించిన వివరాలను వివరించారు. ఖమ్మం రాపర్తినగర్ వద్ద వాహనాల తనిఖీ చేస్తూ పోలీసులు అనుమానాస్పదంగా సంచరిస్తున్న గుగులోత్ నవీన్ అనే వ్యక్తిని పట్టుకున్నారు. టూ టౌన్ ఇన్స్పెక్టర్ బి. బాలకృష్ణ సిబ్బందితో కలిసి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

### విచారణలో బయటపడ్డ నిజాలు

గుగులోత్ నవీన్ 2016 నుంచి వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్, హైదరాబాద్ జిల్లాల్లో వరుసగా దొంగతనాలు చేశాడు. 2024 ఆగస్టులో మేడ్చెల్ వద్ద స్కూటీ దొంగతనం, డిసెంబర్లో ఖమ్మం బైపాస్ రోడ్‌లోని ఎస్ఆర్సి టవర్స్‌లో తాళం పగలగొట్టి బంగారం, వెండి వస్తువులు దొంగతనం చేశాడు. అదేవిధంగా హన్మకొండలోని ఇంట్లోనూ దొంగతనాలకు పాల్పడ్డాడు.

### స్వాధీనం చేసిన ఆస్తులు

బంగారం, గాజులు, చైన్లు, నల్లపూసల గొలుసులు, నెక్లెస్‌లు, బ్రాస్లెట్‌లు, ఉంగరాలు, చెవి బుట్టలు వెండి: పూజ సామాగ్రి వీటి మొత్తం ఆస్తి విలువ రూ. 18 లక్షలు అని వివరించారు. టూ టౌన్ ఇన్స్పెక్టర్ బి. బాలకృష్ణ, ఎస్ఐలు రామచంద్రం, అజయ్, ఇతర సిబ్బంది సమర్థవంతమైన దర్యాప్తు ద్వారా కేసును చేదించారు. ఈ ప్రెస్ మీట్‌లో డీఎస్పీ గణేశ్ కుమార్, పోలీస్ సిబ్బంది, ప్రెస్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఏసీపీ రమణమూర్తి మాట్లాడుతూ, ఖమ్మం పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిందితుడిని కోర్టుకు తరలించి రిమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు.

# టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులకు నియామక పత్రాలు



**ఖమ్మం, జనవరి 04, మహా:** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి సిఫారసుతో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) సభ్యులుగా ఎంపికైన 8 మంది.. ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్ సాహెబ్, యాస వెంకటేశ్వరరావు, పిల్లెల రామ లక్ష్మయ్య, బోదాసు కనకరాజు, అమరావాది సత్య నారాయణ రెడ్డి, బానోత్ రంజిత్ లకు నియామక పత్రాలను ఎంపీ అందజేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులందరికీ ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నల్లగొండ రీజియన్ లో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల పరిధి ఉంటుందని అన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులందరూ.. గ్రామీణ స్థాయిలో బీఎస్ఎన్ఎల్ విస్తరణకు, సంస్థ బలోపేతానికి విశేష కృషి చేయాలని అన్నారు. కేంద్ర కమ్యూనికేషన్స్, ఐటీ స్టాండింగ్ కమిటీలో తాను సభ్యుడిగా ఉన్నానని.. మన రీజియన్ పరిధిలో బీఎస్ఎన్ఎల్ సంస్థ విస్తరణకు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని.. అభయామిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా రాంబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బెల్లం శ్రీను, కొప్పుల చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ గోసు మధు, నాయకులు దొడ్డ నగేష్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఉత్తేజ్ నాయక్, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కష్టపడిన వారికి సరైన గుర్తింపు ఇవ్వాలి

## పునేం సంధ్య



**కొత్తగూడెం, జనవరి 04, మహా:** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కష్టపడిన వారికి కాంగ్రెస్ పార్టీలో సరైన గుర్తింపు ఇవ్వాలని శుక్రవారం అభివృద్ధి లో భాగంగా కొత్తగూడెం పర్యటించిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని సాటివారిగూడెం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పునేం సంధ్య కోరారు. ఈ సందర్భంగా శ్రీనన్న కు వినతిపత్రాన్ని అందించారు. ముఖ్యంగా శ్రీనన్న కు తమ గ్రామ ప్రజల తరుపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం చాలా అభినందనీయమని కొనియాడారు. కొత్తగూడెం నియోజకవర్గంలో తుమ్ చౌదరి , పెద్దబాబు , పునేం శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనన్న చెప్పినట్లుగా ఆయన మాటను గెలిపించుకోవాలని కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు కూనంనేని సాంబశివరావు ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నమని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపులో నాయకులు, కార్యకర్తలు ఎంతగానో కృషి చేసారని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపులో చురుకుగా పని చేసిన లక్ష్మిదేవి పల్లి మండల కాంగ్రెస్ నాయకులను కాంగ్రెస్ పార్టీలో సరైన గుర్తింపు ఇవ్వాలని కోరారు. పొంగులేటి శ్రీనన్న సాటివారిగూడెం గ్రామంలో పర్యటించాలని గిరిజన , ఎస్సి కాలనీ ప్రజల తరపున కోరారు. శ్రీనన్న రాకతో తమ గ్రామం అభివృద్ధి బాటలో సాగుతుందని ఆశపడుతున్నామని తెలిపారు.

# అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన బ్రెయిలీ



**ముదిగొండ జనవరి 4(మహా న్యూస్ ):** అంధుల కోసం లిపిని సృష్టించి వారి జీవితంలో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని తహశీల్దార్ కె సునీతఎలిజబెత్ పేర్కొన్నారు.శనివారం బ్లైండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలో ఆమె పాల్గొని బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ అంధులు సామాన్యులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండేలా ఆలోచించి లూయిస్ బ్రెయిలీ ఆరు చుక్కలతో కూడిన లిపిని తయారు చేశారన్నారు. ఈకార్యక్రమంలో మండల పశువైద్యాధికారి పి, అశోక్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ పి ప్రసన్నకుమార్,బ్లైండ్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు,రాష్ట్ర ఇన్చార్జి కె నరేష్,ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెర్సుల వీరబాబు,జిల్లా సెక్రటరీ బుర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 3 రోజులు జైలు శిక్ష

**ఖమ్మం సిటి, జనవరి 04, మహా:** డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన మందుబాబులకు ఖమ్మం స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి ( స్పెషల్ మొబైల్ కోర్టు) బి. నాగలక్ష్మి మూడు రోజులు జైలు శిక్ష విధించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు ఆకస్మికంగా రోడ్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం మత్తులో పట్టుబడిన వారిపై న్యాయస్థానాల్లో ఛార్జ్‌షీట్‌లు దాఖలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల మద్యం సేవిస్తూ తనిఖీల్లో పట్టుబడిన గొల్లగూడెం కు చెందిన లారీ డ్రైవర్ కు మూడు రోజులు జైలు శిక్ష విధించడంతో పాటు మరో నలుగురికి ఆరు వేల నుండి 2500/– వరకు జరిమానా విధించారు.

## సబ్ స్టేషన్ మంజూరు మంత్రికి కృతజ్ఞతలు



**నేలకొండపల్లి, జనవరి 4 మహా:** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో శనివారం కోనాయిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కోనాయిగూడెంలో నిరంతర విద్యుత్ ను సరఫరా చేసేందుకు కొత్తగా సబ్ స్టేషన్ ను మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పవర్ కట్ లేని విద్యుత్ సబ్‌స్టేషన్ వలన ప్రజలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. అదే విధంగా గ్రామానికి సీసీ రహదారులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో మట్టి రోడ్లు లేకుండా అన్ని రహదారులను సీసీ రహదారుల గా మార్చేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కొచ్చెర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుడు రోహిత్‌కు అభినందనలు




**కామేపల్లి జనవరి 4(మహా)** మండలపరిధిలోని పండి తాపురం గ్రామానికి చెందిన వంగివరపు రోహిత్ శర్మ గత సంవత్సరం డిసెంబర్ 27నుండి 30వ తారీకు వరకు జరిగిన ఉత్తరప్రదేశ్, మధుర లో టెన్నిస్ క్రికెట్ అండర్ 19, జాతీయ పోటీలలో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచి నందుకు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ క్రీడల వలన మానసికో ల్లాసము , ఆరోగ్యంతో పాటు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, ఈరోజులలో పోటీలో గెలవడం అంటే మాములు విషయం కాదని, క్రమశిక్షణ, ప్రతిభ ఉంటేనే తప్పసాధ్యపడదని, ఒక మామూలు సాధారణ పూజారి కుమారుడు ఆ స్థాయికి ఎదగటం చాలా గొప్ప విషయమని, ప్రతి విద్యార్థి స్పూర్తి గా తీసుకొని రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మరియు తదితరులు పాల్గొన్నారు

## మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించాలి



**నేలకొండపల్లి, జనవరి 4 మహా:** మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం. యర్రయ్య సూచించారు. మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి స్త్రీ సెంటర్ ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మహిళలు అన్ని రంగాలలో ముందుండాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో మహిళలను లక్షాధికారులను చేసేందుకు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. ఒకరి వద్ద పని చేసే స్థానం నుంచి పది మందికి పని కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం రాజారావు. -మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత, మండల విద్యాశాఖాధికారి. బీ.చలపతిరావు. బీ.చలపతిరావు, ఐకేపీ ఏపీయం ఆశోక్జాణి, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఆలస్యం మధుసుధన్రావు, రవి, మాజీ సర్పంచ్ లు వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, మాజీ ఎంపీటీసీ బొడ్డ బొందయ్య పాల్గొన్నారు.

# మోడీ చేసే మోసాలకు భారతరత్న ఇవ్వాలి

- లక్ష కోట్ల అప్పు చేస్తున్న రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి
- ఖమ్మం సొంత జిల్లాను అభివృద్ధి చేసుకోలేని ముగ్గురు మంత్రులు ఉన్నారు
- వరద బాధితులకు ప్రభుత్వం చేసింది శూన్యం
- సీతారామ ప్రాజెక్టు ఊసే లేదు దోచుకోవడం దాచుకోవడమే సర్కార్ పని
- విలేకరుల సమావేశంలో డాక్టర్ కే ఏ పాల్



**ఖమ్మం, జనవరి 4:మహా:** ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫల మయ్యారని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కే.ఏ. పాల్ విమర్శించారు. ఖమ్మంలోని కృష్ణ ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మేధావుల సమావేశంలో పాల్ మాట్లాడుతూ, దేశ ప్రజలను మోసం చేసినందుకు మోడీకి భారతరత్న ఇవ్వాలని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రభుత్వం అప్పుల మయంగా మారిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెలకు రూ. 10,000 కోట్లకు పైగా అప్పు చేస్తూ ప్రజలపై భారం మోపుతున్నారని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల పథకాలు విఫలమయ్యాయని, తక్షణమే రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

### ఖమ్మం మంత్రులపై దుయ్యబట్టింపు

ఖమ్మం జిల్లాలో అభివృద్ధి లేకుండా ముగ్గురు మంత్రులు నిర్లక్ష్యంగా ఉన్నారని పాల్ విమర్శించారు. తక్షణమే ఖమ్మం జిల్లాకు రూ. 10,000 కోట్లు విడుదల చేయాలని, సీతారామ ప్రాజెక్టు పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

### ప్రజాశాంతి పార్టీ అభివృద్ధి హామీ

రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ గెలిచిన గ్రామాల్లో 100 రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. విద్య, వైద్యం, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు అందించేందుకు తమ పార్టీ కట్టుబడి ఉందన్నారు.

### ప్రజలకు పిలుపు

మోడీ, రేవంత్ పాలనలను తిరస్కరించి, ప్రజాశాంతి పార్టీకి మద్దతు తెలిపి, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపించాలని కే.ఏ. పాల్ పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

**నేలకొండపల్లి, జనవరి 4 మహా:** సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల కోనాయిగూడెం మాజీ సర్పంచ్ పెంటమళ్ళ పుల్లమ్మ హర్షం వ్యక్తం చేశారు... శనివారం విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.....దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా అణగారిన మహిళలకు అక్షర జ్ఞానం అందించిన మహనీయులు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు... ఆ మహనీయురాలు జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం మహిళలందరికి గర్వకారణమని పేర్కొన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు. ప్రజలు మెచ్చిన సంక్షేమం ప్రభుత్వం గా ఘనత సాధిస్తుందని అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాకనాటి సంగీత, పి.మాధవి తదితరులు ఉన్నారు.



## రోడ్డు భద్రత పట్ల విద్యార్థులకు అవగాహన



**సత్తుపల్లి, జనవరి 4: మహా:** జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె.ఎన్. శ్రీనివాసరావు, సహాయ ఇన్స్పెక్టర్ దినేష్ శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత పట్ల అవగాహన ప్రశ్నలు అడిగి సమాధానాలు చెప్పిన విద్యార్థులకు పుస్తకాలను బహుమతిగా అందజేశారు. రోడ్డు భద్రతకు సంబంధించి కఠిన ప్రశ్నలకు సైతం సమాధానం చెప్పిన మన్విత్ అనే విద్యార్థికి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు రూ.1000 నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే అంబులెన్స్, పోలీస్ లకు ఫోన్ చేయడంతో పాటు సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. 18 సంవత్సరాలు లోపు వారు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు.

# పూసుకుంట అభివృద్ధికి తొలి అడుగు



**అశ్వారావుపేట/దమ్మపేట, జనవరి 4, మహా:** దమ్మపేట మండలంలోని పూసుకుంట గిరిజన గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయి. వెనుకబడిన ప్రాంతాల్లో వ్యవసాయ రంగం ద్వారా ఆర్థిక బలోపేతం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్టీఎస్‌డీఎఫ్ పథకం కింద మంజూరైన బోరుబావులను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందని, ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గిరిజనుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని, అన్ని సదుపాయాలు ఈ ఏడాది చివరికి అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.పూసుకుంట పంచాయతీ కట్టుకూరు ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల నిరుత్సాహకరమైన ప్రతిస్పందనను గమనించిన ఆయన, ఉపాధ్యాయుని నిర్లక్ష్యాన్ని తప్పుబట్టారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు.

# గుత్తి కోయ గ్రామాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుంది

## గిరిజన గ్రామాలలో వైద్య శిబిరాలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**మణుగూరు, మహా:** ఏడూళ్ళ బయ్యారం పోలీసుల ఆధ్వర్యంలో మారుమూల వలస గుత్తి కోయ గ్రామాలైన తిర్లాపురం, మల్లారం, పిట్టతోగు గ్రామాలలో ప్రజలకు శనివారం పిట్టతోగు గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. కిష్టాపురం గ్రామం నుండి ద్విచక్ర వాహనాలపై దట్టమైన అడవిలో వాగులు, వంకలు దాటుకుంటూ జిల్లా ఎస్పీ పిట్టతోగు గ్రామాన్ని చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి సుమారుగా 65 కుటుంబాల నుండి 300 మంది ఆదివాసీ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వలస గుత్తి కోయ గ్రామాలకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. వలస ఆదివాసి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిత్యం కృషి చేస్తున్నామని తెలియజేశారు. విద్య, వైద్య రవాణా సౌకర్యాలను వారికి కల్పించేందుకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ వారికి కూడా మెరుగైన జీవితాన్ని అందించడానికి ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులందరూ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలన్నింటిని కూడా వారికి అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు అభివృద్ధి నిరోధకులుగా మారి ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసి ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే మావోయిస్టు పార్టీ అగ్రనాయకుల వేధింపులు తట్టుకోలేక చాలామంది దళసభ్యులు, నాయకులు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా కొత్త వ్యక్తులు తమ గ్రామాల్లోకి ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులందరికీ సోలార్ లైట్లు, దుప్పట్లను పంపిణీ చేసారు. యువతకు వాలీబాల్ కిట్లను అందజేశారు. స్కూల్ పిల్లలకు నోటుబుక్స్ ను అందజేశారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొని గ్రామస్తులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్య బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు రాజ్ కుమార్, రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం సిటి, జనవరి 04, మహా:** ఖమ్మం జిల్లా ధూపదీప నివేదన అర్చక సంఘం 2025 క్యాలెండర్ తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. మంత్రి అర్చకులకు శుభాకాంక్షలు తెలిపి, గ్రామీణ అర్చకుల ఉద్యోగ భద్రత, వేతనాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అర్చక సంఘం నేతలు మునగలేటి రమేష్ శర్మ, అన్నావజ్జల ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు. అర్చకుల సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

# గిరిజన గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**మణుగూరు, జనవరి 04, మహా :** మండల పరిధిలోని మారుమూల గిరిజన ఆదివాసీ గ్రామం బుగ్గ లో శనివారం సింగరేణి సేవ సమితి, సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణం లో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా పరిసర ప్రాంతాల గ్రామస్తులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో ఏరియా ఆసుపత్రి వైద్యులు ఇన్నయ్య ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గ్రామంలోని విద్యార్థు లను, మహిళలను, వృద్ధులను పరీక్షించి 73 మందికి వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ భవాని, ఆసుపత్రి సిబ్బంది నాగమణి,రవి, ఆశ వర్కర్ మీనా, పాఠశాలల ఉపాధ్యాయులు రాంబాబు, భద్రయ్య, సేవ సమితి కో ఆర్డినేటర్ మరేశ్వర రావు, ఎండి యౌసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

# వామనవతారంలో వైకుంఠ రాముడు



**భద్రాచలం, మహా :** భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దివ్య క్షేత్రంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు శనివారం నాల్గవ రోజుకు చేరుకున్నాయి. స్వామివారు వామనవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం స్వామివారి ఉత్సవ మూర్తులకు బేడా మండపంలో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం స్వామి వారిని వామనవతారంలో అలంకరించి భక్తుల దర్శనార్థం బేడా మండపంలో వేంచేపు చేశారు. ఆపై స్వామివారి మూలమూర్తులకు రాజ భోగం నిర్వహించి, వామనవతారరూపుడైన రామయ్యకు ప్రత్యేక పూజల అనంతరం స్వామివారిని ప్రత్యేక పల్లకిలో మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక ఆసీనులను చేశారు. వామనవతారంలో ఉన్న రామయ్య ను చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, భక్తుల జయ జయ ధ్వానాల నడుమ స్వామి వారికి రాజవీధిలో తిరువీధి సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని దారి పొడవునా స్వామివారికి మంగళ నీరాజనాలు పలికారు.

# కంట్రోల్ సెంటర్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్



**మణుగూరు, మహా:** మణుగూరు పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని అనుసంధానం చేస్తూ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ సెంటర్ ను శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించారు. మొత్తం మణుగూరు పట్టణ వ్యాప్తంగా 92 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటన్నింటినీ అనుసంధానం చేసినట్లు తెలిపారు. ఈ కెమెరాలలో వాహనాల నెంబర్లను క్యాప్చర్ చేసే కెమెరాలను కూడా ఏర్పాటు చేయడమైందన్నారు . ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నేరాలను నిరోధించడంలో, ఛేదించటంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని అన్నారు.